విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 10, జూన్ 2024

రైతు లేకుంటే దేశ ప్రగతి శూన్యం

విశాలాంధ్ర బ్యూరో -అనంతపురం: రైతు లేకపోతే ఏ దేశమైనా ప్రగతిని సాధించలేదని వక్తలు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మార్తాటి ఈశ్వరీ గోపాలరావు రచించిన " రైతు మా రాజు "పుస్తకావిష్కరణ సభ ఆదివారం స్థానిక ఎన్జీవో హోంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు జి. బాల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది.
ప్రముఖ కవి విమర్శకులు పుస్తక సమీక్షకులు ఆయన తూముచర్ల రాజారామ్ మాట్లాడుతూ రైతు మారాజు కావ్యం నిండా నిరంతరం కష్టపడే రైతు జీవితం , మట్టి వాసన, పల్లెటూరు సోయగాలు, రైతును ముడిపెట్టిన జీవితం కనిపిస్తుంది అన్నారు.
ఆచార్య బాలసుబ్రమణ్యం ప్రసంగిస్తూ ఈ కావ్యం ద్వారా రైతు నూతన సాంకేతిక వ్యవసాయంలో నవీన పద్ధతుల్ని చేపట్టాలని రచయిత కోరుకుంటారు. అన్నారు.
ముఖ్య అతిథి పుస్తకావిష్కర్త అయిన జనప్రియ కవి ఏలూరు యంగన్న ప్రసంగిస్తూ రైతు మారాజు కావ్యం పశు సంపద దేశ సంపద గా కీర్తిస్తాడు రచయిత , ఎరువుల కల్తీని ఎండగడతాడు రచయిత అని కొనియాడారు. గౌరవ అతిథిగా హాజరైన సి.రాము

రైతు మారాజు పుస్తకావిష్కరణలో అనంత కవులు

ప్రసంగిస్తూ గోపాల్ రావు గారు కవి మాత్రమే కాదని మంచి సామాజిక నాటకాలు రాసి ప్రజలలో చైతన్యవంతం కలిగించాడని కొనియాడారు. రైతు మారాజు రచయిత మార్తాటి ఈశ్వరీ గోపాలరావు తన స్పందన తెలియజేస్తూ ... కరువుకు కారణం వర్షాలు రాకపోవడమే కాదు కర్షక వృత్తి భంగం కావడమే అని తెలియజేస్తూ ఏ దేశం అయితే రైతును గౌరవిస్తుందో ఆ దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. స్పందన అనంత కవులు వేదిక ప్రధాన కార్యదర్శి వి చంద్రశేఖర శాస్త్రి , తెలుగు వెలుగు వ్యవస్థాపక అధ్యక్షులు టీవీ రెడ్డి, ప్రసంగించారు. కార్యక్రమం ప్రారంభంలో అవిశ్రాంత అక్షర యోధుడు, తెలుగువారి ఆత్మ బంధువు , బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రామోజీరావు మరణం పట్ల సంతాపం ప్రకటించి మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అనంతపురం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న, గంగిరెడ్డి అశ్వర్థ రెడ్డి, సౌరవు గోవిందరాజులు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, ఎస్ ఎం భాష, తరిమెల అమర్నాథ్‌రెడ్డి, ఒంటెద్దు రామలింగారెడ్డి, డాక్టర్ అంకె రామలింగమయ్య, , ఆల్ ఇండియా రేడియో హేమంత్ రాజు, దాసన్న గారి కృష్ణమూర్తి, కే. అల్తాఫ్, యం.సాంబశివుడు, కె.సుబ్బరాయుడు మరియు టి ఈశ్వరి గోపాలరావు గారి కుటుంబ సభ్యులు హాజరై సభను విజయవంతం చేశారు.

పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

విశాలాంధ్ర-ఉరవకొండ : అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్.వినోద్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో కార్యనిర్వాహణాధికారి కే. విజయ్ కుమార్ కలెక్టర్ దంపతులకు మేల తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు.శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో ఉరవకొండ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, అర్చకులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నరసింహ స్వామిని దర్శించుకుంటున్న కలెక్టర్ దంపతులు

రూ10 వేల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నరసింహప్ప అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించడంతో ఆదివారం బహుజన చైతన్యత వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ వారి బృందంతో వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. అనంతరం 10 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలోబహుజన చైతన్య వేదిక ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఉపాధ్యక్షుడు నాగరాజు ఎల్లోటి హనుమంతు రామాంజనేయులు గుడిబండ మాజీ ఎంపీపీ ఎల్కే నరసింహప్ప, మంజునాథ, రవి కుమార్, మహాలింగప్ప, నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్టీయూ ఆవిర్భావ వేడుకలు....

విశాలాంధ్ర-జెఎన్‌టియూపీ: ఎస్టీయూ 78వ ఆవిర్భావ వేడుకలు ఆదివారం అనంతపురం ఎస్టియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వమే నిజాం ప్రభుత్వ కాలంలో ఏర్పడిన ఎస్టీయూ సంఘం ఉద్యమాలే ఊపిరిగా, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా, న్యాయబద్ధమైన సమస్యలపై పోరాట స్ఫూర్తిని సాధించి సమాజ అభ్యున్నతకు కృషి చేస్తూ ఉందన్నారు. వ్యవస్థాపకులు వీణ విజయరామరాజు, మగ్దూం మొహిద్దీన్ సేవలు మరువలేనివని అన్నారు. ఎస్టియు రాష్ట్ర నాయకులు సూర్యుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ ఉపాధ్యాయులను బోధన విధులకు పరిమితం చేయాలని సూచించారు. 117, 128 జీవోలు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన ప్రధాన కార్యదర్శి సూర్యుడు రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర నాయ కులు శివయ్యచారి, సురేష్‌కుమార్, పూర్వ అధ్యక్షులు రామన్న గోవిందు, జిల్లా నాయకులు రాజశేఖర్, కిషోర్ కుమార్ రామకృష్ణ విరుపాక్షి గౌడ్ కృష్ణమూర్తి నాయుడు, మల్లికార్జున నాగభూషణం, వీరాంజనేయులు రామకృష్ణ, రామాంజనేయులు నాగేంద్ర పాల్గొన్నారు.

అక్రమంగా నిర్మించిన భవనాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

విశాలాంధ్ర-రాయదుర్గం: అక్రమంగా నిర్మించిన భవనాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఏపీ ఎన్జీవో భవనంలో విలేకరు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దౌర్జన్యంగా కొందరు రిటైర్డ్ అధికారులు నిర్మించిన భవనాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, ఆదివారం స్థానిక సమైక్యాంధ్ర భవన్‌లో నాలుగో తరగతి ఉద్యోగులకు కేటాయించిన స్థలంలో అక్రమంగా ప్రవేశించి వారి బేస్మెంట్ పై నిర్మాణం చేయడం దౌర్జన్యానికి పరాకాష్ట అని తెలిపారు. ఎలాంటి పత్రాలు లేకుండా, అనుమతులు లేకుండా కేవలం గత ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల అండదండలతో నిర్మించిన వారిపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో నూతన శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు చొరవ తీసుకొని న్యాయం చేయాలన్నారు. ప్రశాంతమైన ఈ ప్రాంతంలో అధికారులుగా ఉండి రిటైర్డ్ అయిన వ్యక్తులు దారుణానికి పాల్పడం తగదన్నారు. వెంటనే ఆ భవనాన్ని సొంతదారులైన నాలుగో తరగతి ఉద్యోగులకు స్వాధీనం చేయాలని కోరారు. పెన్షన్ల సంఘం అధ్యక్షులు డి.రామాంజనేయులు మాట్లాడుతూ మా సంఘం నుండి విడిపోయిన కొందరు అక్రమంగా భవనం నిర్మించాలని, వారికి గుర్తింపు లేదని జిల్లా సంఘం ఇచ్చిన లేఖను ప్రదర్శించారు. చుట్టూ కాంపౌండ్ వేసి బేస్మెంట్ వేసిన స్థలంలో దౌర్జన్యంగా ప్రవేశించడం వారికి అధికారులు వంతపాడటం, గత ప్రజా ప్రతినిధులు మద్దతు ఇవ్వడం దుర్మార్గమన్నారు. అనంతరం నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మీనుగుల విజయ్, కార్యదర్శిగా నాగరాజు, మరో పదిమంది కార్యవర్గ సభ్యులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సంఘం నాయకులు హనుమాన్, పరమేశ్వరప్ప, రామాంజనేయ, రామాంజనేయులు, పెన్షన్ సంఘం కార్యదర్శి సత్యనారాయణ,చిదానంద పాల్గొన్నారు.

కోఆపరేటివ్ సొసైటీ ఛైర్మెన్ రాజీనామా...

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని ఓబుళాపురం గ్రామంలో కోఆపరేటివ్ సొసైటీ ఛైర్మెన్ పదవికి పాటిల్ విజయ కుమార్ గౌడ ఆదివారం రాజీనామా చేశారు. వైసీపీ ప్రభుత్వంలో పోటీలేకున్న ఏకగ్రీవంగా ఎన్నుకున్న విజయ కుమార్ గౌడ స్వచ్ఛందంగా ఛైర్మెన్ పదవికి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

మొక్కులు తీర్చుకున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గం ఎమ్మెల్యేగా మాజీ మంత్రి పరిటాల సునీత గెలుపొందాలని మండలంలోని బుక్కచెర్ల నల్లలమ్మ దేవతను గతంలో కోరుకున్నారు. పరిటాల సునీత ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆదివారం టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ ఆధ్వర్యంలో అమ్మవారికి 1016 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆయన వెంట మండల కన్వీనర్ కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, జూటూరు రామకృష్ణ, బుక్కచెర్ల బ్రహ్మానందరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి గోవిందరెడ్డి, రఘునాథ్‌రెడ్డి ఉన్నారు.

గ్రామాల్లో ఘర్షణలకు స్వస్తి చెప్పండి

- ప్రశాంత వాతావరణానికి నాంది పలకండి...

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పిలుపు

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాల్లో పార్టీ శ్రేణులు ఎవరూ విజయోత్సాహంలో ఘర్షణలకు జోలికి వెళ్లవద్దని, ప్రశాంత వాతావరణంలో నాంది వలుకుదామని ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే సొంత గ్రామం వెంకటాపురం, మరోవైపు అనంతపురం క్యాంపు కార్యాలయం వద్దకు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రామగిరి సర్కిల్ పోలీసు అధికారులతో పాటు నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు, జిల్లాతోపాటు ఇతర జిల్లాల నుంచి కూడా నాయకులు, కార్యకర్తలు పరిటాల ఇంటి వద్దకు వచ్చి శాలువాలు, పూలహారాలతో పరిటాల సునీతతో పాటు ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ను సన్మానించారు. పార్టీ శ్రేణులంతా ఎన్నికల విజయోత్సాహంలో ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఘోర పరాభవంలో ఉన్న వైసీపీ శ్రేణులు కవ్వింపు చర్యలకు దిగవచ్చని..టీడీపీ శ్రేణులు సంయమనంతో ఉండాలన్నార. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండాలన్నదే పార్టీ సిద్ధాంతం, మా లక్ష్యం కూడా అని స్పష్టం చేశారు. ఇక నుంచి గ్రామాల్లో ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నది ముందస్తుగానే ఒక ప్రణాళికతో ఉండాలని గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

మోడల్ స్కూల్లో మిగుల సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-రాప్తాడు: ఏపీ మోడల్ స్కూల్లో 2024 -25 విద్యా సంవత్సరానికి సంబంధించి 7, 8, 9వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న మిగులు సీట్ల కోసం ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ పద్మజాదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా తరగతుల్లో చేరాలనుకునే విద్యార్థులు ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు పాఠశాలలో నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 15వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. 7వ తరగతిలో 48, 8వ తరగతిలో 35, 9వ తరగతిలో 15 సీట్లు భర్తీ చేస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొల్లాపూరీ మహాలక్ష్మిదేవి ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని తారకపురం గ్రామంలో వెలసిన కొల్లాపూర్ మహాలక్ష్మి దేవి ఆలయంలో నేటి నుంచి రెండు రోజులపాటు వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సోమవారం నిర్వాహకులు తెలిపారు. మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, ఆకు పూజ, వస్త్రాలంకరణ, గంగపూజ, మహా మంగళహారతి తదితర ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం ఒంటిగంటకు భక్తులకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం ఐదు గంటలకు కొల్లాపూర్ మహాలక్ష్మి దేవి రథోత్సవం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రథోత్సవం సందర్భంగా రాత్రి 8 గంటలకు రతి కళ్యాణనాటకం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సొసైటీ బ్యాంక్ సింగిల్ విండో ప్రెసిడెంట్ పదవికి రాజీనామా..

విశాలాంధ్ర-కూడేరు : మండల కేంద్రంలోని కూడేరు సొసైటీ బ్యాంక్ సింగిల్ విండో ప్రెసిడెంట్ వడ్డే గంగాధర్ ఆదివారం తమ పదవికి రాజీనామా చేసినట్లు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా వ్యక్తిగత కారణాలవల్ల నేను కూడేరు సొసైటీస్ బ్యాంక్ సింగిల్ విండో ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో ఎవరి ప్రోద్బలం లేదని నేనే రాజీనామా పత్రాన్ని సొసైటీ బ్యాంక్ మేనేజర్,కు అందజేసినట్లు ఆయన తెలియజేశారు.

అక్షర యోధుడికి ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: అక్షర యోధుడు, ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం పత్రికలోకానికి తీరని లోటు అని మీడియాలో విప్లవాత్మక మార్పులకు ఆద్యుడైన సిహెచ్ రామోజీరావు గారు స్థానాన్ని ఎవరూ పూడ్చలేరని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ కొనియాడారు. అనంతపురంలోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఈనాడు సంస్థల చైర్మన్ రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పయ్యావుల ప్రవీణ్ మాట్లాడుతూ ఈనాడు, మార్గదర్శి, ప్రియా, మయూరి వంటి ఎన్నో సంస్థలు స్థాపించి లక్షల మంది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు అని కొనియాడారు. దేశంలో అరుదైన వ్యక్తులలో రామోజీరావు ఒకరోని ఆయన స్థాపించిన సంస్థలలో నెలకొల్పిన క్రమశిక్షణ, ఆయన ఆదర్శాలు కొనసాగుతాయని చెప్పారు. తెలుగు పత్రిక మీడియా రంగం సినీ రంగంలో ఆయన చూపిన మార్గం అనుసరణీయమని కొనియాడారు జిల్లా కార్యదర్శి షేక్ మహమ్మద్ ఆయుష్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయరాం, ఐజేఐ సభ్యులు ప్రభాకర్ నాయుడు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్షులు డానియల్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ రసూల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జగదీష్, యూనియన్ ట్రెజరర్ చౌడప్ప, చలపతి, మల్లేష్, జిల్లాలోని పలువురు సీనియర్ జర్నలిస్టులు, ఈనాడు యూనిట్ మేనేజర్ శ్రీనివాసులు, ఈనాడు ఈటీవీ స్టాఫ్ రిపోర్టర్లు లక్ష్మీప్రసాద్ అంజప్ప సీనియర్ జర్నలిస్టులు మహేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈనాడుతో, రామోజీరావు గారితో ఉన్న అనుబంధాన్ని జర్నలిస్టులు నెమరు వేసుకున్నారు. ఆయన చూపిన మార్గదర్శకంలో తమ జీవితాలు ఏ విధంగా బాగుపడ్డాయో కొనియాడారు. రామోజీరావుకు మరణం లేదని శాశ్వతంగా ఆయన జనంలో ఉంటారని తెలిపారు. అంతకు ముందు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు ఆయన ఆత్మ శాంతి కోసం మౌనం పాటించారు.

జేఈఈ అడ్వాన్స్‌లో విశ్వ విజేత విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తాడిపత్రి: యల్లనూరు రోడ్డు జయనగర్ కాలనీ ఏడవ అడ్డరోడ్డులో ఉన్న శ్రీ విశ్వ విజేత కోచింగ్ సెంటర్ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ ఫలితాల లో ప్రతిభ చూపారని శ్రీ విశ్వ విజేత కోచింగ్ సెంటర్ నిర్వాహకులు కందుల నరేష్ కుమార్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలపై ఏ తల్లిదండ్రులైన తమ పిల్లలు ఉన్నత శిఖరాలకు ఎదిగి, ఉన్నతమైన ఉద్యోగాలను సాధించాలని ప్రతి ఒక్క తల్లిదండ్రులు కలలు కంటారు. అలాంటి కలను శ్రీ విశ్వ విజేత కోచింగ్ సెంటర్ విద్యార్థులు తమ తల్లిదండ్రుల కలలను జేఈఈ

అడ్వాన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా ర్యాంకులలో కే. సాయి హనీష్ రెడ్డి 278 మార్కులు సాధించి 233వ ర్యాంకు, ఎస్. చక్రధర్ రెడ్డి 206 మార్కులు సాధించి 2059వ ర్యాంకు సాధించి తల్లిదండ్రులు కలలను నెరవేర్చారన్నారు. ఆల్ ఇండియా స్థాయిలో మంచిర్యాంకులు సాధించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కే.కిషోర్ కుమార్ రెడ్డి భార్య సునీత, ఎస్. శ్రీనివాసులు రెడ్డి భార్య రాజేశ్వరి దంపతులు తమ పిల్లలను అభినందించారు. అలాగే కోచింగ్ సెంటర్ నిర్వాహకునిగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించానన్నారు.

ఆర్టీసీ బస్టాండ్.. వర్షపు నీటిమయం

విశాలాంధ్ర-తాడిపత్రి: చిన్నపాటి వర్షం కురిసింది అంటే చాలు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వర్షపు నీటిమయం అవుతున్నదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడో ఏళ్ల కిందట బస్టాండ్ నిర్మించారు. నేటి వరకు మరలా మరల బస్టాండ్‌లో మరమ్మత్తులు చేపట్టిన దాఖలాలు లేవని ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వర్షం వచ్చిందంటే బస్టాండ్ ప్రాంగణం అంతా వర్షపు నీటితో కుంటలా ఉంటున్నది. ప్రయాణికులు ఆ వర్షం నీటిలోనే వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వర్షపు నీరు వాటికవే ఇంకి పోవాల్సిందే తప్ప బయటికి వెళ్లడానికి ఆర్టీసీ అధికారులు ఎలాంటి చర్యలు చేపడం లేదు. అలాగే వర్షపు నీరు బస్టాండ్ లో నిల్వ ఉండడం వల్ల పగటి, రాత్రి సమయాలలో బస్టాండ్‌లో వేచి ఉండే ప్రయాణికులకు దోమలు కుట్టి డెంగీ మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు వస్తున్నాయి. పలువురు ప్రయాణికులు, ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా డీజిల్ చార్జీలు పెరిగాయని, ఆర్టీసీ నష్టాల్లో ఉందని బస్ చార్జీలు పెంచుతున్నారు. కానీ ప్రయాణికులకు సౌకర్యాల కల్పనలో విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా వర్షపు నీరు నిలబడకుండా వెళ్లడానికి చర్యలు చేపట్టాలని ప్రయాణికులు ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్‌ను వివరణ కోరగా వర్షపు నీరు వెళ్లడానికి మున్సిపాలిటీ మురుగునీటి కాలువ ద్వారా నీరు వెళ్లాలి, మున్సిపాలిటీ కాలవంతా పూడికతో నిండిపోయిందని, అందుకే వర్షపు నీరంతా బస్టాండ్ ఆవరణలో నిలబడిపోతుంది అన్నారు. మున్సిపాలిటీ అధికారులకు లెటర్ రాశామని, త్వరలోనే వర్షపు నీరు వెళ్లడానికి మరమ్మత్తులు చేస్తామని తెలిపారు.

ఇళ్లలోకి ప్రవహిస్తున్న నీరు

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని కమ్మూరు ఎస్సీ కాలనీలో వీధి రోడ్లు వర్షానికి జలమయమయ్యాయి. దీంతో వర్షపు నీరు ఇళ్లలోకి ప్రవహిస్తుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రజలు రోగాలు బారిన పడి ఆస్పత్రులకు వెళుతున్నారు. వర్షపు నీరు ఇంటి ముందర చేరి. ప్రవహిస్తుండటముతో ఇంట్లో నుండి బయటకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. రోడ్డు నిర్మాణం చేసేటప్పుడు సైడ్ కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో వర్షం నీరు ఇంటి ముందర చేరుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు గ్రామ అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

ప్రాచీన కళల పట్ల మక్కువ చూపాలి

డీఈఓ మీనాక్షి దేవి

విశాలాంధ్ర-ధర్మవరం: మన భారతీయ ప్రాచీన కళలను అందరూ ప్రోత్సహించినప్పుడే మంచి గుర్తింపు సమాజంలో లభిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారిని మీనాక్షి దేవి, అనంతపురం లలిత కళాపరిషత్ చైర్మన్ పద్మజ, ఆంధ్రప్రదేశ్ సకల కళావృత్తి సంఘం అధ్యక్షులు ఆనంద్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీ లలిత నాట్య కళానికేతన్, వేసవి నాట్య శిక్షణ శిబిరం ముగింపు సంబరాలకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువు బాబు బాలాజీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో వేసవి నాట్య శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, శిక్షణ తరగతులు ముగిసిన తర్వాత ప్రదర్శన కార్యక్రమం ఆనవాయితీగా వస్తున్నదని తెలిపారు. ఈ వేసవి నాట్య శిక్షణ శిబిరంలో 45 రోజులు పాటు 60 మంది విద్యార్థులకు కూచిపూడి, భరతనాట్యం, జానపద గేయాలను నేర్పించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే తాను వివిధ రాష్ట్రాలకు, వివిధ జిల్లాలకు మా కళానికేతన్యొక్క ప్రదర్శనలతో పాటు వివిధ అవార్డులు పొందడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ బాబు బాలాజీ వారి శిష్య బృందం ప్రదర్శన కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శన ఇవ్వడం మాకెంతో సంతోషాన్ని ఇవ్వడం జరిగిందని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతో పాటు ఇటువంటి కళలను నేర్పించి దేశ, విదేశాల్లో పేరుత తెచ్చుకోవాలన్నారు. తదుపరి 50 మందికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమొటోలు, సర్టిఫికెట్లను,మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కళాకారులు, కమలా బాలాజీ, రామ లాలిత్య పాల్గొన్నారు.

అసౌకర్యాల నడుమ ఎస్సీ బీసీ హాస్టళ్లు

పెచ్చులూడుతున్న వసతి గృహాలు

ప్రహరి గోడ నిర్మాణానికి నోచుకోని ఎస్సీ బాలికల హాస్టల్

హాస్టల్ లోపలి భాగంలో పెచ్చులూడుతున్న దృశ్యం...

విశాలాంధ్ర-కదిరి: నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్సీ, బీసీ హాస్టళ్ళు సమస్యలకు నిలయాలుగా మారాయి. హాస్టళ్ళు శిథిలమై పెచ్చులూడుతున్న గత 5సంవత్సరాల నుండి ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదు. దీంతో మరమ్మతులు చేపట్టకపోవడంతో అరకొర సౌకర్యాల నడుమ బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విద్యా ర్థులకు కష్టాలు సమస్యలు తప్పేలాలేవు. మరో నాలుగు రోజుల్లో హాస్టల్లో పున ప్రారంభం కానున్నాయి.చాలా చోట్ల సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో హాస్టళ్ల నిర్వహించ దంతో సగం విరిగిన తలుపులు, కిటికీలు, అధ్వాన స్థితి మరుగుదొడ్లతో నానా అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొంది.

కదిరి ఎస్సీ బాలికల వసతి గృహంలో చాలా గదుల పై పెచ్చులు ఊడుతూ కడ్డీలు కనిపిస్తూన్నాయి. ప్రహరీ గోడ లేక పోవడం వల్ల వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. కనీసం ఎస్సీ వసతి గృహం అనే నేమ్ బోర్డు ఏర్పాటు చెయ్యక పోవడంతో హాస్టల్‌లో చేరడానికి వచ్చే విద్యార్థినులు తల్లిదండ్రులు పలువురిని ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. అక్కడ పని చేస్తున్న వార్డెన్ పిల్లల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. వసతి గృహంలో భోజనానంతరం రాత్రి సమయంలో వసతిగృహం శిథిలావస్థకు చేరడంతో పక్కన్నే ఉన్న రాణిపేట ప్రాథమిక పాఠశాలలో తల దాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు సమస్యలు పరిష్కరించాలి.

భారతీయ కళలను ఇనుమడింప చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కళలను ఇనుమడింపజేయాలని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. ఆది వారం ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతిలో మానస నృత్య కళా కేంద్రం వారి వేసవి నాట్య శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జబర్దస్త్ ఆర్టిస్ట్-హైదరాబాద్ అల్లరి అర్జున్, ఆంధ్రప్రదేశ్ రంగస్థల సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పెద్ది పోగు ఆనంద్, అబ్బా టీవీ అనంతపురం డాక్టర్ హరిప్రసాద్, జబర్దస్త్ కమెడియన్ ఆర్టిస్టు తేజో మూర్తుల మురళీధర్, పులివెందుల హరి, వంశీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మానస నృత్య కళాకేంద్రం గురువు మానస మాట్లాడుతూ వేసవి సెలవుల్లో అనగా నెల రోజుల్లో 50 మందికి వివిధ రకాల నాట్యాలు నేర్పించా మని, ఈనాట్యకళను మరింత విస్తరింపచేయడమే నా లక్ష్యం అని తెలిపారు. 50 మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నాట్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమొంటో అందజేశారు. తదుపరి ముఖ్య అతిథులు మాట్లాడుతూ మానస చిన్నతనం నుండే చదువుతోపాటు నాట్య కళమీద ఆసక్తి చూపేదని, మరింత మందికి నేర్పడానికి తనకున్న పట్టుదల గొప్ప విషయమని తెలిపారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాలలో జిల్లాల్లో తన ప్రదర్శన, శిష్య బృందంతో పాటు ఇవ్వడం ధర్మవరం గర్వించదగ్గ విషయం అన్నారు.

తల్లిదండ్రులు కళల్లో ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: తల్లిదండ్రులు తమ పిల్లలకు కళలను తప్పక ప్రోత్సహించా లని ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కలవల రాంకుమార్, ధర్మ వరం ఆర్యవైశ్య సంఘం అధ్య క్షులు కలవల మురళీధర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్యవైశ్య కొత్త సత్రంలో గాయత్రి డాన్స్ అకాడమీ వారి 23వ వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. డాన్స్ మాస్టర్ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ రకాలపై వేసవికాలంలో శిక్షణ ఇవ్వడం కూడా జరుగుతోందని తెలిపారు. ఇందులో భాగంగానే మెగా డాన్స్ ప్రోగ్రాము నిర్వహించగా ఈ ప్రోగ్రాం విజయవంతం అయినందునకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలవల రాంకుమార్, కలవల మురళీధర్ మాట్లాడుతూ వివిధ రకాల డాన్స్ ప్రోగ్రాంలో మన ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. 65 మంది పిల్లలచే క్లాసికల్, వెస్ట్రన్, ఫోక్, మాస్ సాంగ్స్ నేర్పించి, మంచి ప్రదర్శన ఇవ్వడం అటు తల్లిదండ్రులకు, అటు ఆసక్తిగల వారికి ఎంతో సంతోషాన్నిచ్చిం దని తెలిపారు. ఈ డాన్స్ షో చూడడానికి కళ్యాణ మండపం కిక్కిరిసిపోయిందని తెలిపారు. తదుపరి డాన్స్ మాస్టర్ కిషోర్ కుమార్‌ను సంఘం వారు సత్కరించారు. తదుపరి 65 మంది డాన్స్ చేసిన వారందరికీ కూడా ముఖ్య అతిథుల చేతులమీదుగా మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాటి అనుబంధ సంస్థ కమిటీ వారు, ప్రేక్షకులు, తల్లిదండ్రులు, యువతి, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

లోతు దుక్కులతోనే భూమి సారవంతం

వ్యవసాయ అధికారి ముస్తఫా

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి పొలంలో లోతు దుక్కులతోనే భూమి సారవంతం అవుతుందని వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ధర్మవరం మండల పరిధిలో వర్షాలు అధికంగా కురుస్తున్నాయని, వేరుశనగ పంట వేయడానికి రైతులందరూ కూడా ఇప్పటికే పనులు మొదలు పెట్టాలని తెలిపారు. పశువుల ఎరువు వేసి దుక్కి చేస్తే, మరింత ప్రయోజనంతో పాటు అధిక దిగుబడి పంట వస్తుందని తెలిపారు. వేరుశనగ పంటతో పాటు కంది పంట ప్రత్యామ్నాయంగా వేయాలని సూచించారు. రసాయనిక ఎరువులను తక్కువగా వాడాలన్నారు. వర్షాలకు దుక్కులు చేస్తే భూమి సారవంతం కావడంతో పాటు కలుపు మొక్కలు, చీడపీడల నివారణ జరుగుతుందని తెలిపారు. దుక్కులు చేయడం వల్ల భూమిలోని నీటి నిల్వ సామర్థ్యం పెరగడమే కాకుండా, తేమలో జీవించే సూక్ష్మజీవులు వానపాముల సంతతి వృద్ధి చెందడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం వర్షాలు రాకపోవడంతో రైతులందరూ కూడా నష్టపోవడం వాస్తవమేనని తెలిపారు. ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో కొనడం వల్ల వేరుశనగ పంట అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పంట విషయంలో ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు రైతు భరోసా కేంద్రం ద్వారా గాని, నా ద్వారా గాని సలహాలు తీసుకోవాలని తెలిపారు.

అక్షర యోధుడు రామోజీరావు మృతి బాధాకరం..

విశాలాంధ్ర-ధర్మవరం : అక్షర యోధుడు ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మృతి చాలా బాధాకరమని, వారి ఆశయ సాధనాల కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ రంగన అశ్వత్థ నారాయణ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తన వృత్తిలోనే విశ్రాంతి అంటూ దశాబ్దాలుగా అవిశ్రాంత పయనం సాగించిన మహనీయుడు రామోజీరావు అని తెలిపారు. మీడియా, సినీ, వ్యాపార రంగాల్లో రామోజీరావు సేవలు మరువలేనివని అన్నారు. అంతేకాకుండా అన్ని రాష్ట్రాలలో తనదైన శైలిలో ఈనాడు టీవీని ప్రసారం చేయడం, సినీ రంగంలో విశేష కృషి చేసి అందరి హృదయాలలో గూడుకట్టుకున్నాడని తెలిపారు. మార్గదర్శి చిట్ ఫండ్‌ను స్థాపించి వందలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించిన మహా వ్యక్తి అని తెలిపారు. నీది నిజాయితీతో ఉంటూ తన కలమనే ఆయుధంగా మలచి రాష్ట్ర ప్రజలకు ఎన్నో సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా రామోజీరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని, మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి, నిబద్ధత, నవ్యత, అసమాన పనితీరు వంటి అంశాల్లో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పడం జరిగిందని తెలిపారు. శని పరిశ్రమలకు, మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాకు వీరి మృతి తీరని లోటు అని తెలిపారు. తెలుగుతో పాటు ఇతర భాష చానల్లోనూ ప్రారంభించడం ద్వారా" ఏక్ భారత్- శ్రేష్ఠ భారత్" స్ఫూర్తి పట్ల తన నిబద్ధతను చాటుకున్నారని తెలిపారు. ఆయన తపన, అకుంఠిత దీక్ష, పట్టుదల లాంటివి, విద్య, వ్యాపార సామాజిక అంశాలపైన ప్రభావం చూపడం జరిగిందని తెలిపారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని వారు కోరారు.

వైయస్సార్ ఇండోర్ స్టేడియంకు పేరు మార్పు

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణంలో గతంలో తెలుగుదేశం పార్టీ నిర్మించిన ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంకు ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రము, 2019 లో వైయస్సార్ ఇండోర్ స్టేడియం పేరులు రంగులు మాత్రమే మార్చడం జరిగింది. పెనుకొండ నియోజకవర్గం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే శ్రీమతి ఎస్ సవితమ్మ ఆదేశాల మేరకు గతంలో ఉన్న విధంగా ఎన్టీఆర్ పేరును మార్చడం జరిగిందని క్రీడాకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెనుకొండ నందు 2008- 2011 బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ప్రిన్సిపల్ డాక్టర్ జె.వి.ఎన్ కేశవరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకు పూర్వ అధ్యాపకులను ఆహ్వానించి గత స్మృతులను నెమరు వేసుకొని పూర్వ అధ్యాపకులను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రసంగిస్తూ తాము ఈరోజు వివిధ రంగాల్లో స్థిరపడడానికి ఈ కళాశాల ఎంతో దోహదపడిందని కొనియాడారు. ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ ఈ బ్యాచ్ కి చెందిన విద్యార్థులు సాఫ్ట్వేర్ మరియు ప్రభుత్వ రంగంలో వివిధ స్థానాలలో స్థిరపడిన వారిని అభినందిస్తూ కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు తమ వంతు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి మరియు వైస్ ప్రిన్సిపల్ డా. జయప్ప ప్రసంగిస్తూ ఆర్థికంగా మాత్రమే కాకుండా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల పై అవగాహన కార్యక్రమాల ద్వారా కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర చాలా అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యాపకులు రామన్న ఎన్ వి ఎల్ నరసింహం, మహేష్, ఆనంద్, ఫర్నాజ్ మరియు ఫిజికల్ డైరెక్టర్ జయరామప్ప తదితరులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం కళాశాల ఆవరణంలో దాదాపు 100 మొక్కలు నాటి పర్యావరణ అభివృద్ధికి తమ వంతు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవంతం చేసినందుకు గాను పూర్వ విద్యార్థులు కళాశాల యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలియజేశారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక...

చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న 1997-98 బ్యాచ్ విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సంజయ్ నగర్‌లో గల బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాలలో 1997-98 విద్యార్థుల బ్యాచ్ వారు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ అపూర్వ కలయికలో పూర్వ బాలుర విద్యార్థులు 119, గర్ల్స్ 28 మంది హాజరు కావడం జరిగింది. దాదాపు 27 సంవత్సరాల తర్వాత అందరూ ఒకచోట కలవడం అందరిని ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఆనాటి తీపి గుర్తులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, తమ సంతోషాన్ని ఒకరినొకరు పంచుకున్నారు. గురువులైన సత్యనారాయణ బాబు, శ్రీనివాసరావు, నాగభూషణ, యజ్ఞన్న, పార్థసారథి, కృష్ణప్రసాద్, డ్రిల్ మాస్టర్ లక్ష్మీనారాయణ లను ఘనంగా సన్మానించారు. తదుపరి గురువులు మాట్లాడుతూ 27 సంవత్సరాల తర్వాత తమను ఈ విధంగా ఆహ్వానించి సత్కరించడం అనేది జీవితంలో మరుపురాని రోజుగా తాము గుర్తించుకుంటామని తెలిపారు. ఆనాటి పూర్వ విద్యార్థులు తమ తమ చదువు స్థాయిని బట్టి ఉద్యోగస్తులుగా, వ్యాపారస్తులుగా తదితర స్థానాల్లో ఉంటూ మంచి మార్గాన పయనిస్తుండడం శు భదాయకమని తెలిపారు. చదువుకున్న పాఠశాలను గుర్తుపెట్టుకొని ఆ సంవత్సరములో ఉన్నటువంటి బాలురు, బాలికలను ఒకే వేదిక మీదకు తెచ్చి, సంబరాలు జరుపుకోవడం జీవితంలో అందరికీ మరపురాని రోజు అని తెలిపారు. తదుపరి పూర్వ విద్యార్థిని విద్యార్థులందరూ కూడా మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలలో, ఉపాధ్యాయుల యొక్క చదువుతో తాము జీవితంలో మంచి స్థానంలో స్థిరపడటం జరిగిందని తెలిపారు. అటువంటి గురువులను, మా తోటి విద్యార్థులను ఒకే వేదిక మీద ఒకే రోజు సంబరాలు జరుపుకోవడం మా జీవితంలో మరుపు రాని రోజు అని వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గురువులతో సెల్ఫీలతో పాటు ఫోటోలను తీసుకొని, తమ జీవితములో గుర్తుండేలా పెట్టుకుంటామని తెలిపారు. ఉపాధ్యాయుల యొక్క ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సభ వారిని ఎంతగానో సంతోషింపజేసింది. ఈ కార్యక్రమంలో 147 మంది పూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

పేదలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యం

- రోటరీ క్లబ్ క్యాంపు నిర్వహకులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ గ్రామీణ ప్రాంతాలలో గల ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేయడమే మా రోటరీ క్లబ్ లక్ష్యమని క్యాంపు నిర్వాహ కులు, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ కృష్ణమూర్తి తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం రోటరీ క్లబ్-ధర్మవరం, శంకరా కంటి ఆసుపత్రి-బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించామని చెప్పారు. శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు మామిళ్ళ వెంకట రమణమ్మ జ్ఞాపకార్థం, మామిళ్ళ రంగనాయకులు వారి కుటుంబ సభ్యులు- శ్రీ చౌడేశ్వరి దేవి సిల్క్స్ ధర్మవరం వారు నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. 170 మంది కంటి రోగులు పాల్గొనగా ఇందులో 117 మంది కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేశామని, వీరందరికీ ఉచిత రవాణాతో పాటు ఉచిత ఆపరేషన్లు చేయించి ఉచితంగా కంటి అద్దాలు, అవసరమైన వారికి కంటి లెన్సు అమరుస్తామని చెప్పారు. ఈ సంవత్సరం దాదాపు 1700 మందికి పైగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించా మని తెలిపారు. సీనియర్ రోటరీ క్లబ్ సభ్యులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ 1994 నుండి ఇప్పటివరకు దాదాపుగా 34 వేల మందికి పైగా ఆపరేషన్లు ఉచితంగా చేయించామన్నారు. దాత మామిళ్ళ రంగనాయకులు మాట్లాడుతూ ఇటువంటి శిబిరాల సమాచారాన్ని తమ తమ గ్రామాలలో, పట్టణాలలో అందరికీ తెలియజేసి కంటి వెలుగును ప్రసాదించేలా సహకారం అందించాలని కోరారు. క్యాంపు చైర్మన్ కృష్ణమూర్తి రోగులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చారని తెలిపారు. కంటిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డాక్టర్ సౌరవ్ పాటిల్, డాక్టర్ సర్జన్ జైన్ వారు వివరించారు. ప్రత్యేకంగా ఈ శిబిరంలో రెటీనా పరీక్షలు కూడా నిర్వహించామని, దీని ద్వారా కంటి చూపు నాణ్యత వెంటనే కనుగొనే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం దాతలను, శంకరా కంటి ఆసుపత్రి డాక్టర్లను, కోఆర్డినేటర్లను ఘనంగా శాలువాతో రోటరీ క్లబ్ వారు సత్కరించారు. కార్యక్రమంలో సోలిగాల్ల వెంకటేశులు, సత్రశాల ప్రసన్నకుమార్, బివి చలం, శివయ్య ,కొండయ్య, శంకర కంటి ఆసుపత్రి- బెంగళూరు కోఆర్డినేటర్ శివ ప్రకాష్, రామిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రామికుడు.. ప్రజల సేవకుడు మోదీ

- లేపాక్షి బీజేపీ మండలాధ్యక్షుడు నరసింహా మూర్తి

విశాలాంధ్ర-లేపాక్షి : భారతదేశం హ్యాట్రిక్ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేస్తుండడం దేశానికి గర్వకారణ మని దేశానికి శ్రామికుడిగా ప్రజలకు సేవకుడిగా ఇలాంటి ప్రధాని ప్రజలు ఎన్నుకోవడం అభినందనీయమని లేపాక్షి బిజెపి మండల అధ్యక్షులు నరసింహ మూర్తి ఆనందం వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం ప్రధానమంత్రి ప్రమాణ స్వీకారం సందర్భంగా లేపాక్షి లో ఉదయం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ కేరింతలు కొట్టారు. కేకు కట్ చేసి ప్రజలకు నాయకులకు మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశం నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు రవితేజ రెడ్డి పట్టణ అధ్యక్షులు కరణం నగేష్ రూరల్ మండల అధ్యక్షులు చక్రపాణి రెడ్డి చిలమత్తూరు మండల అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి మండల బిజెపి ప్రధాన కార్యదర్శిలు నాగభూషణ ఎస్ మూర్తి ఉపాధ్యక్షులు గిరి గోపాల్ నగేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మన సంస్కృతి సాంప్రదాయాలను మరింత విస్తరింప చేయండి..

విశాలాంధ్ర-ధర్మవరం: భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను విస్తరింప చేయాలని టీటీడీ ధర్మాచార్యులు నక్కల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఏపీలో గల దేవాలయాలకు మైక్ సెట్ వితరణ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా చేపట్టడం జరుగు తున్నది. ఇందులో భాగంగానే నార్పల మండలం గొల్లపల్లి గ్రామంలో సబ్సిడీ రేటు పై మైసూర్ వారు ఆలయ కమిటీ వారికి అందజేశారు. గొల్లపల్లి లో వెలసిన లక్ష్మీనరసింహస్వామి దేవాలయమునకు మైసెట్ వితరణ పట్ల పూజారి కదిరప్ప ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి శ్రీనివాసుని భజన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పరమేష్, లక్ష్మీ నరసింహ భజన సంఘం నారాయణప్ప, నాగప్ప, రెడ్డప్ప, బొజ్జప్ప, రామచంద్ర, శివయ్య నరసింహులు, ఆదినారాయణ, రెడ్డప్ప, వీరప్ప పాల్గొన్నారు.

చదువు పేదరికానికి అడ్డం కాకూడదు...

విశాలాంధ్ర-ధర్మవరం: చదువు పేదరికానికి అడ్డం కాకూడదని, అకుంఠిత దీక్షతో చదువు కొనసాగిస్తే మంచి భవిష్యత్తు లభ్యమవుతుందని శ్రీ పద్మశాలియ బహుత్తమ సంఘం అధ్యక్షులు జక్కా చిన్న సింగరయ్య, ఉపాధ్యక్షులు జింక రామాంజ నేయులు, ప్రధాన కార్యదర్శి జింక చిన్నప్ప పేర్కొన్నారు. 2023-24 వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన పద్మశాలీయ కుల బాంధవుల విద్యార్థులకు నగదు ప్రోత్సాహ, అభినందన సభను బ్రాహ్మణ వీధిలోని శ్రీ పద్మశాలీయ కళ్యాణ మండపంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పదవ తరగతి ప్రథమంలో అనూష, ద్వితీయంలో పూజిత, తృతీయ లో తన్మయి, తదుపరి బాలురలలో ప్రథమ దుర్గా సాయి చరణ్, ద్వితీయ ధరనేశ్వర్, తృతీయలో సాయి తేజ,అదేవిధంగా 90 శాతం మార్కులు తెచ్చిన త్రిష, శరణ్య, తేజస్విని, యశస్విని కార్తీక, బాలురలలో జింక కార్తీక్ లకు ఒక్కొక్కరికి రూ.2,116ల చొప్పున ఇచ్చారు. బాలురు బాలికలలో ప్రథమ నగదు బహుమతి రూ.4,016, ద్వితీయ నగదు బహుమతి రూ.3,516, తృతీయ బహుమతి రూ.3,116 సంఘం ద్వారా పంపిణీ చ దివ్యాంగులైన మునీంద్రకు రూ.10,116, తదుపరి ఇంటర్మీడియట్ ప్రథమలో పూజిత, ద్వితీయ లో అర్చనా కేదారాశ్వరి, తృతీయ లో గిరిష్మా, తదుపరి బాలురలలో ప్రథమలో చైతన్య, ద్వితీయలో చైతన్యకుమార్, తృతీయలో హరీష్‌లకు, 90 శాతం మార్కులలో బాలురలలో హరీష్ కుమార్, బాలికలలో భవ్య, లావణ్య, లక్ష్మీ, భావనలకు ఒక్కొక్కరికి రూ.4,116 నగదు ప్రోత్సాహక బహుమతిగా ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.5,116, రూ.4,516, రూ.4,116 ఇచ్చారు. కార్యక్రమంలో సహకార దర్శి బుడగల శంకర్, కోశాధికారి పొలాల పుల్లయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీ

ఎంబీబీఎస్ విద్యార్థి మృతి..

విశ్లాంవ్దీ-చౌళ్లు: జుండల పరిద్ధోని పిల్లిగుండ్లు వ్గాజురానిక్బ చ్పందిూ ఉదీోద్యాజీములు పాంగనాడ్ కుజురూండు ఆజశ్బ్హురెడ్డి(22) కూర్నూప్డిక్ట్ కళ్మార్ల్ల్లో జుయాడజు ఉంజుత్తాం వీంబిబివీణు చదుజుతున్నాడు. ఆద్ోం ఉదజీం 7:30 వ్దీంతర్డ్లో తూ రీడింగ్ పాు్ుంచి పబ్ట్ క్బ్ప్ళ్లొ తూ్లా డజుబీర్డ్ోప్రాయిక్ప్పు ుంచి జుడుఖ్ల్నా ఆో.ట్బ.ఉ బణు డీ కొుడంతో చీక్కడిక్కడ జుృతి చ్పందిఉట్లు త్పలిడింది. విడజీం త్పలుడుకొ్నా తల్లిదంప్రడులు,కుటుంబ డభ్యులు వ్జు ద్విగ్భ్రాంతిక్బ గుపాజీ్యాు. తజు కుజురూండు్ఫప్పా ఖాదీుు జీర్డ్డించుక్ో;కదీళజూోు వ్గాజుర్డ్లో విద్యార్శి చీకాల జుృతి పట్ల వ్జు విజాదం వ్పలకొంది.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 10, జూన్ 2024

మోడీ ప్రమాణ స్వీకారంతో కూటమి నాయకుల సంబరాలు

విశాలాంధ్ర-పుట్టపర్తి : దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణం చేస్తున్న సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు సంబరాలు జరుపు కున్నారు. ఆదివారం హనుమాన్ సర్కిల్‌లో కేక్ కట్ చేసి పంచుకున్నారు. నాయకులు మాట్లాడుతూ వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా మోడీ ప్రమాణ స్వీకారం చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ ఛిన్నాభిన్నమైన ఏపీ అభివృద్ధికి కేంద్ర సహాయం ఉంటుందని భావించే తమ అధినేత చంద్రబాబు పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. ఆంధ్రాలో కేంద్ర మంత్రులు ఉంటే నిధులు రాబట్టవచ్చన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, 20 ఏళ్లు వెనక్కి పోయిందన్నారు. కేంద్రం సహాయంతో విభజన హామీలతో ఇతర హామీలు నెరవేర్చుకోవడానికి అవ కాశం ఉంటుందన్నారు. బీజేపీ నాయకులు కొండమ రాజు, జ్యోతి ప్రసాద్, సునీల్ వైట్ల, రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు టీడీపీ నాయకులు బెస్త చల పతి, పి.సిగంగన్న, శ్రీరామ్‌రెడ్డి, లక్ష్మీపతి పాల్గొన్నారు

రామోజీరావు సేవలు చిరస్మరణీయం

అక్షర యోధుడు రామోజీరావు పత్రికా రంగానికి తీరని లోటు ఏపీయూ డబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావు ప్రవీణ్

విశాలాంధ్ర-అనంతపురం: అక్షర యోధుడు, ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు మరణం పత్రికలోకానికి తీరని లోటు అని... మీడియాలో విప్లవాత్మక మార్పులకు ఆద్యుడైన సిహెచ్ రామోజీరావు స్థానాన్ని ఎవరూ పూడ్చలేరని ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ కొనియాడారు. అనంతపురంలోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఈనాడు సంస్థల చైర్మన్ రామోజీరావు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పయ్యావుల ప్రవీణ్ మాట్లాడుతూ... ఈనాడు, మార్గదర్శి, ప్రియా, మయూరి వంటి ఎన్నో సంస్థలు స్థాపించి లక్షల మంది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు అని కొనియాడారు. దేశంలో అరుదైన వ్యక్తులలో రామోజీరావు ఒకరోని ఆయన స్థాపించిన సంస్థలలో నెలకొల్పిన క్రమశిక్షణ, ఆయన ఆదర్శాలు కొనసాగుతాయని చెప్పారు. తెలుగు పత్రిక మీడియా రంగం సినీ రంగంలో ఆయన చూపిన మార్గం అనసూయమని కొనియాడారు. జిల్లా కార్యదర్శి షేక్ మహమ్మద్ ఆయుష్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జయరాం, ఐజేఐ సభ్యులు ప్రభాకర్ నాయుడు, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్షులు డానియల్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ రసూల్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జగదీష్, యూనియన్ ట్రెజరర్ చౌదప్ప, చలపతి, మల్లేష్, జిల్లాలోని పలువురు సీనియర్ జర్నలిస్టులు, ఈనాడు యూనిట్ మేనేజర్ శ్రీనివాసులు, ఈనాడు ఈటీవీ స్టాఫ్ రిపోర్టర్లు లక్ష్మీప్రసాద్ అంజప్ప సీనియర్ జర్నలిస్టులు మహేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈనాడుతో, రామోజీరావు తో ఉన్న అనుబంధాన్ని జర్నలిస్టులు నెమరు వేసుకున్నారు. ఆయన చూపిన మార్గదర్శకంలో తమ జీవితాలు ఏ విధంగా బాగుపడ్డాయో కొనియాడారు. రామోజీరావుకు మరణం లేదని.... శాశ్వతంగా ఆయన జనంలో ఉంటారని తెలిపారు. అంతకు ముందు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు ఆయన ఆత్మ శాంతి కోసం మౌనం పాటించారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం..

- 117 జీవోను వెంటనే రద్దు చేయాలి - 25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి - యూటీఎఫ్ నాయకుల పిలుపు

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. సురేష్ కుమార్, జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జయచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ తెలిపారు. కొత్తచెరువు లోనే బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం శ్రీ సత్య సాయి జిల్లా యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు జయచంద్ర రెడ్డి, అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ఉపాధ్యాయులం దరూ కృషి చేయాలన్నారు. 117 జీవోను వెంటనే రద్దు చేయాలని, 25 వేల ఉపాధ్యాయ పోస్టులను నియమించాలని, మూడు, నాలుగు, ఐదు, తరగతుల విలీనం జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు. 1998, 2008 ఉపాధ్యాయులను రెగ్యులైజేషన్ చేయాలన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన యాపులను రద్దు చేయాలన్నారు. నూతనంగా ఏర్పడుతున్న ప్రభుత్వం తక్షణమే సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. అలాగే యుటిఎఫ్ జిల్లావ్యాప్తంగా బలోపితం చేయడానికి ఉపాధ్యాయులు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు బూత్ అన్న, ఉపాధ్యక్షులు బాబు, కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, తాహిర్ వలి, వైవి సుబ్బారెడ్డి, అనిల్ కుమార్, రామకృష్ణ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

అక్షర యోధుడు రామోజీరావుకు ఘన నివాళులు

విశాలాంధ్ర-రొళ్ల: ఈనాడు గ్రూపు సంస్థల అధినేత అక్షర యోధుడు రామోజీరావు ప్రగాఢ సంతాప సభ ఆదివారం మండలంలోని రొళ్ల,గొట్టుగురికి,ఎమ్.రాయపురం గ్రామాల్లో తెదేపా మండల అధ్యక్షుడు దాసిరెడ్డి తెదేపా టి.ఎస్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా,మీడియా,టీవీ రంగాలలో ఎనలేని ప్రతిభ చాటిన రామోజీరావు గారు చరిత్రలో నిలిచిపోతారని తెదేపా నాయకులు గుర్తు చేశారు.ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రామోజీ ఫిలిం సిటీ ఏర్పాటు చేసి చలనచిత్ర రంగానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి అనేకమంది కళాకారులను తయారు చేసిన గొప్ప మహనీయుడు రామోజీరావు అని కొనియాడారు.రామోజీ స్థాపించిన సంస్థలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల మందికి ఉపాధిని కల్పిస్తూ నీతి నిజాయితీ,నిక్కచ్చి వార్తలు రాసేందుకు ఎంతోమంది విలేకరులను తయారుచేసిన మహనీయుడు మరణించడం అత్యంత దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో

మాజీ ఎంపీపీ పాండురంగప్ప,క్లస్టర్ ఇంచార్జ్ భరత్,మురళి స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ యోగానంద్,నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న,మండల తెదేపా నాయకులు వెంకటరెడ్డి గోవిందరాజు,దాసప్పపాళ్యం నాగరాజు, శ్రీనివాస్, కృష్ణారెడ్డి,రొళ్ల కొండ రామకృష్ణ, మీసేవావెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఆధ్వర్యంలో ...

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం విలేకరుల ఆధ్వర్యంలో ఓకే రా అసమాన్యుడు,మూవీ మొగల్,సినీ పరిశ్రమకు పెద్ద దిక్కు చెరుకూరి రామోజీరావుకు ఘనంగా నివాళలు అర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ వార్త ప్రపంచాన్ని ప్రతి గుమ్మనికి, ప్రతి రాష్ట్రానికి ఆనాటి కాలంలో ఈనాడు అనే వార్త పత్రిక ద్వారా ప్రజలందరికి పరిచయం చేసిన వ్యక్తిగా గొప్ప పేరు సంపాదించి, ఈటివి-మీ టివి అని 20సంవత్సరాలుగా సిటీయల్స్, సినిమాలు అయిన ప్రతి ఒక్కటి గ్రామ గ్రామానికి చేరివేసిన వ్యక్తి స్వర్గీయ చెరుకూరి రామోజీ రావుకి సొంతమన్నారు.

గొప్ప కళాకారులను తయారుచేసిన మహనీయుడు

విశాలాంధ్ర -రాయదుర్గం : ఈనాడు గ్రూపు సంస్థల అధినేత అక్షర యోధుడు రామోజీరావు సంతాప సభ ఆదివారం రాయదుర్గం పట్టణంలోని సమైక్యాంధ్ర భవనంలో ఏపీయూడబ్ల్యూజే కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నియోజక వర్గ అధ్యక్షులు కమలాక్షుడి రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కమలక్షుడు మాట్లాడుతూ పత్రికా, మీడియా, టీవీ రంగాలలో ఎనలేని ప్రతిభ చాటిన రామోజీరావు చరిత్రలో నిలిచిపోతారని గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రామోజీ ఫిలిం సిటీ ఏర్పాటు చేసి చలనచిత్ర రంగానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి అనేకమంది కళాకారులను తయారు చేసిన గొప్ప మహనీయుడు రామోజీరావు అని కొనియాడారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్ ఉపాధ్యక్షులు రుద్రముని, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాజా, ప్రచార కార్యదర్శి ఆవుల మనోహర్, విలేకరులు రామంజప్ప, వెంకటేశులు, శోభన్ బాబు, శివకుమార్, రామాంజ నేయులు, వీరన్న, రఘు ,షఫీ,శివప్రసాద్ ఏపీ ఎన్జీవో తాలూకా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జన విజ్ఞాన వేదిక ప్రతినిధి సత్యనారాయణ పాల్గొన్నారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కార్యకర్త మొక్కుబడి..

బైక్ యాత్రతో ధర్మస్థలంకు బయలు దేరిన కార్యకర్త

విశాలాంధ్ర - అగళి : 2024 ఎన్నికల్లో గెలు పొంది చంద్రబాబు ముఖ్య మంత్రి కావాలని హుళ్లేకేరా గ్రామానికి చెందిన భూత రాజు అనే కార్యకర్త ధర్మస్థల పుణ్యక్షేత్రం మంజునాథ్ స్వామికి మొక్కుబడి చేసుకు న్నాడు. తాను అనుకున్న ప్రకారం ఎన్నికల్లో 164 మంది కూటమి అభ్యర్థులు గెలుపొంది చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో బూత్ రాజు మొక్కుబడిలో భాగంగా ఆదివారం తన స్వగ్రామం హుళ్లేకేరా నుంచి బైకు ద్వారా యాత్రను ప్రారంభించారు. మంజునాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కుబడులు చెల్లించనున్నాట్లు భూతరాజు తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మరెన్నో మొక్కుబడులు ఉన్నాయని వాటిని త్వరలోనే తీర్చుతానని తెలిపారు.

హైటెక్ సీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి డీలర్స్ సమావేశం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని భీమినేని ప్రవీణ్ కాంప్లెక్స్ నందు హైటెక్ సీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి డీలర్స్ అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిస్ట్రిబ్యూటర్స్ మరియు డీలర్స్ సమావేశం నిర్వహించి రైతులకు హైటెక్ కంపెనీ నుంచి నూతన మొక్కజొన్న విత్తనం 5106 విత్తనాన్ని రైతులకు అందుబాటు చేసి రైతులను మంచి లాభాల బాటలో చేయుటకు మరియు అధిక దిగుబడి సాధించుటకు రైతులకు లాభదాయకమైన విత్తనాన్ని హైటెక్ కంపెనీ ఉత్పత్తి చేస్తున్నందున ఆ విత్తనాన్ని రైతులకు అందించడంలో డీలర్లు కృషి చేయాలని అలాగే రైతుల దగ్గర కు నాణ్యమైన విత్తనాన్ని చేర్చడం ద్వారా రైతులు నష్టపోకుండా మంచి విత్తనాన్ని ఎంపిక చేసుకోవడానికి దోహదం చేస్తుందని ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు హైటెక్ వారి 51 0 6 విత్తనాన్ని అందజేసి అధిక ఉత్పత్తిని సాధించుటకు డీలర్లకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు మిత్ర సీడ్స్ హిందూపురం, వారు అలాగే రేవతి సీడ్స్, అనంతపూరం, ప్రాంతీయ విత్తన అభివృద్ధి మేనేజర్, నాగేందర్ రెడ్డి, డీలర్స్ మీటింగ్ అసోసియేషన్ ఆదికృత డీలర్లు పెనుకొండ, మడకశిర, రాద్దం, గోరంట్ల, మరియు హైటెక్ సీడ్స్, ఉత్పాదక సంస్థల వారి ఏజెంట్గా గా వ్యవహరించారు.స్థానిక సీడ్స్ డీలర్లు సుగుణాకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, తదితర డీలర్లు పాల్గొన్నారు.

నారాయణ సేవలో అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సంతకు వచ్చిన వివిధ గ్రామాల ప్రజలకు, పేదలకు యాచకులకు అయ్యప్ప స్వామి గుడి వద్ద ఆదివారం భగవాన్ బాబా వారి యొక్క చిత్రపటం ఉంచి పూజలు చేసి హారతులు ఇచ్చి నారాయణ సేవలో భాగంగా సుమారు 200 మందికి అన్నదానం, త్రాగునీరు అందజేసినారు, ఈ కార్యక్రమానికి సహకరించి, మాకు మా సంస్థకు సేవా భాగ్యము కలిగించినన దాతలకు వారి కుటుంబ సభ్యులకు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి యొక్క అనుగ్రహ ఆశీస్సులు నిండుగా మెండుగా, ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని కోరుకుంటు న్నామని సత్యసాయి తాలూకా సేవా సమితి అధ్యక్షులు శంకర్ తెలిపారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతల స్వీకరణ..

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షిలోని మాహాత్మాజ్యోతి భా పూలే గురుకుల పాఠ శాల, కళాశాల ప్రిన్సిపల్‌గా సుందరరాజు ఆది వారం ఉదయం పదవి బాధ్యతలను స్వీకరించారు. గతంలో పనిచేస్తున్న ప్రిన్సి పాల్ ప్రసాద్ కడప జిల్లా తొండూరు గురుకుల పాఠ శాలకు బదిలిపై వెళ్లారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ ముస్తాఫాతో పాటు అధ్యాపకులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

గోరంట్లలో రామోజీరావుకు జర్నలిస్టుల ఘన నివాళులు

విశాలాంధ్ర, గోరంట్ల .. అక్షర యోధుడు,ఈనాడు వార్తాపత్రిక వ్యవస్థాపకులు, అద్భుత రామోజీ ఫిలిం సిటీ సృష్టికర్త, తెలుగుజాతి మరువలేని మహనీయుడు రామోజీరావు మృతి పట్ల శ్రీ సత్య సాయి జిల్లాలోని గోరంట్ల పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట జర్నలిస్టులు ఘన నివాళులర్పించారు, జర్నలిజంలో ఉన్నత స్థాయి విలువల కోసం జీవితాంతం తపించిన వ్యక్తి రామోజీరావు అని, దినపత్రికలలో దేశంలోనే వినూత్న మార్పులకు నాంది పలికిన వ్యక్తి అన్నారు, అసాధ్యం అనిపించే రామోజీ ఫిలిం సిటీ సృష్టించడం , చక్కటి సామాజిక సందేశాలతో అనేక చిత్రాలను నిర్మించిన సినీ ప్రేమికుడు ఆయన అన్నారు. జర్నలిజంలో తెలుగు భాషకు పెద్దపీట వేసి ఆయన చేసిన కృషి తెలుగు భాషాభిమానులు ఎప్పటికీ మరువలేర న్నారు,రామోజీరావు మృతి చెందం పట్ల ఆయన చిత్రపటానికి నివాళులర్పించి పట్టణంలో ర్యాలీగా వెళ్లారు రామోజీ రావు అమర్ రహే అంటూ నినాదాలు చేశారు, ఈ కార్యక్రమం లో మండలంలోని జర్నలిస్టులు (ఈనాడు) అశ్వర్థ నారాయణ ప్రసాద్, (సూర్య) మేదర వెంకటేష్, (అనంత జనశక్తి దినపత్రిక) జిల్లా బ్యూరో ఖాజీ మస్తాన్ ఖాన్, (ప్రజాదరణ ఎడిటర్) గంగాధర్,(వార్త) నరసారెడ్డి,ఆంధ్రజ్యోతి సురేంద్ర,ఆంధ్రప్రభ అతావుల్లా, లక్ష్మీనారాయణ,(మనం) కిష్టప్ప (అనంత న్యూస్) శంకర్,(పబ్లిక్ వాయిస్) అంబే వెంకటేష్, (మాస్ టీవీ ఎడిటర్) నందిని,(జనం న్యూస్) ఫక్రుద్దీన్,(మీ న్యూస్) షానవాజ్, (ఫోకస్ అనంత) నరసింహులు (మహాత్మా టివి)రమేష్,జనసేన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రియురాలు దక్కలేదని ఆత్మహత్య

విశాలాంధ్ర-అమడగూరు: జౌకుల గ్రామానికి చెందిన బొంత వేణు గోపాల్ రెడ్డి, (20) అదే గ్రామానికి చెందిన ఒక యువతిని ప్రేమించగా, ఆ యువతి తల్లిదండ్రులు వారి కుమార్తెకు గత 10 రోజుల క్రిందట వేరే వ్యక్తితో వివాహం చేశారు. తను ప్రేమించిన యువతి తనకు దక్కకపోవడంతో జీవితం మీద విరక్తి చెందిన యువకుడు ఆదివారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

కరాటే బెల్టు పోటీల్లో విద్యార్థుల ప్రతిభ....

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ఎంజీఎం హైస్కూల్ నందు ఇండియన్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కరాటే బెల్ట్ పరీక్ష పోటీలలో, అసోసియేషన్ కరాటే విద్యార్థులు 30 మంది పాల్గొని ఎల్లో, ఆరంజ్, గ్రీన్, బ్లూ, పర్పుల్, బ్రౌన్ బెల్ట్‌లను సాధించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గ్రాండ్ మాస్టర్ ఎ.రామచంద్ర, సీనియర్ శిక్షకులు మహేంద్ర, దర్శన్, ప్రజ్వల్, వేణు, హర్షవర్ధన్, స్మరణ్, వన్నూరుస్వామి, తదితరులు పాల్గొని కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేసి అభినందనలు తెలిపారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

ముగ్గురికి తీవ్రగాయాలు ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి మండలం కంబాలపర్తి గ్రామ సమీపంలో ఆదివారం సాయంకాలం నాలుగు గంటలకు రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు తీవ్ర గాయాల పాలయ్యారు. నల్లమాడ నుంచి పుట్టపర్తికి ఆర్ టి సి డిపోలో పనిచేస్తున్న మెకానిక్ కిరణ్ ద్విచక్ర వాహనం పై ముగ్గురు వస్తుండగా పుట్టపర్తి నుంచి నల్లమాడకు మరొక ద్విచక్ర వాహనం అన్నా చెల్లెలు వెళుతుండగా ఎదురెదురుగా ఢీకొని ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ డిపోకు చెందిన కిరణ్ తో పాటు మరొక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కిరణ్ తలకు, కాలికి బలమైన గాయాలయ్యాయి. పుట్టపర్తి నుంచి నల్లమాడ కు తిరిగి వెళుతున్న రామాంజనేయ వ్యక్తికి కాలు విరిగిపోవడంతో అతని పరిస్తితి విషమంగా ఉంది. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో 108 వాహనంలో కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతి వేగమే ప్రమాదానికి కారణం.

వైసిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మధుమతి రెడ్డి

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని రామచంద్రపురం గ్రామం నందు ఇటీవల టీడీపీ మద్దతుదారుల దాడిలో గాయపడిన వైస్సార్సీపీ కార్యకర్తల కుటుంబాన్ని ఆదివారం చౌళూరు మధుమతి రెడ్డి సందర్శించారు. వారు మాట్లాడుతూ, ఇటువంటి దాడులు గ్రామాలలో మంచి వాతావరణం కాదని, దాడి చేసిన వారిలో చౌళూరు రామక్రిష్ణ రెడ్డి హత్య కేసు ముద్దాయి కూడా ఉండటం గ్రామప్రజలను భయభ్రాంతులకి గురి అవుతున్నారని తెలిపారు.

జనసేన కార్యకర్తల విజయోత్సవ సంబరాలు..

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని మందలపల్లి జనసేన కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాకాయలు పేల్చి పిఠాపురం ఎమ్మెల్యే జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పూలమాలవేసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగరాజు, మండల అధ్యక్షుడు యశ్వంత్, మంజునాథ్, రంగస్వామి, శివన్న, శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.